# కులవృత్తుల అభ్యున్నతికి కేసీఆర్ కృషి



మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరంలో బీసీ బంధు చెక్కులను అందజేస్తున్న జడ్పీటీసీ శైలజ, సర్పంచ్ విజయనందరెడ్డి

- **నియోజకవర్గ వ్యాప్తంగా జోరుగా బీసీ బంధు చెక్కుల పంపిణీ**
- **హర్షం వ్యక్తం చేస్తున్న బీసీ వర్గాలు**

**మేడ్చల్ రూరల్, అక్టోబర్ 7:** కులవృత్తుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ చేస్తున్న కృషితో గ్రామాల్లో కులవృత్తిదారుల జీవితాల్లో వెలుగులు నిండాయని మేడ్చల్ జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూ రు చేసిన బీసీ బందు చెక్కులను లబ్ధిదారులకు ఆ గ్రామ సర్పంచ్, సర్పంచ్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనం దరెడ్డితో కలిసి జడ్పీటీసీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులవృత్తిదారులను గుర్తించి వారికి నేరుగా ఆర్థిక సాయం చేయడంతో వారికి లబ్ధి చేకూరుతు న్నదన్నారు. ఎవరి మధ్యవర్తిత్వం లేకుండా, పైసా ఖర్చు కాకుండా ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని కులవృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ప్రకాశ్, ఉప సర్పంచ్ నర్సింహ, వార్డు సభ్యుడు యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

### నాగారం మున్సిపాలిటీలో..

**మేడ్చల్ కలెక్టరేట్:** బీసీ బంధు బీసీ యువతకు వర మని చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. నాగారం మున్సిపాలిటీకి చెందిన ముగ్గు రికి బీసీ బంధు చెక్కులను చైర్మన్ అందజేశారు. కార్యక్ర మంలో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్లు ఎస్. శ్రీని వాస్ గౌడ్, నాయకులు శ్రీధర్, ఆంజనేయులుగౌడ్, సురేశ్, మహేందర్, నరేందర్ రెడ్డి,తది తరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట గ్రామస్తులకు బీసీ బంధు చెక్కులు అందజేస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి

### కీసరలో..

**కీసర:** కీసరలో బీసీ బంధు లబ్ధిదారులకు శనివారం మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామ కూర మహేందర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగడానికి ఎన్నో మహత్తర పథకాలు అమలు చేసి వారికి ఆర్థిక సాయం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయలు బి.రమేశ్‌గుప్త, ఎం. జంగయ్యయాదవ్, ఉప సర్పంచ్ లక్ష్మ ణ్‌శర్మ, పంచాయతీ సభ్యులు, నేతలు పాల్గొన్నారు.

### బోడుప్పల్‌లో..

**బోడుప్పల్:** బీసీబంధు పథకంలో భాగంగా బీసీ కులా లకు ఆర్థిక సాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. బీసీ బంధు పథకం కింద 9మందికి రూ.1లక్ష చొప్పున చెక్కు లను లబ్ధిదారులకు తన చాంబర్‌లో శనివారం అందజే శారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ..మంత్రి మల్లారెడ్డి సహకారంతో ఫేస్-2లో నగరంలో మరికొంత మంది బీసీలకు ఈ పథకం అందిస్తామని తెలిపారు. కార్య క్రమంలో కార్పొరేటర్ నర్సింహ, లబ్ధిదారులు పాల్గొ న్నారు.

### శామీర్‌పేట మండలంలో..

**శామీర్‌పేట:** ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న తెలం గాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం బీసీ బంధు పథకాన్ని తీసుకువచ్చిందని బీఆర్ఎస్ నియో జకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి అన్నారు. శని వారం శామీర్‌పేట, అలియాబాద్, మూడుచింతలపల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు బీసీ బంధు పథకం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు సుదర్శన్, సర్పంచ్‌లు జాము రవి, మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు అశోక్, నాగరాజు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో చెక్కులను అందజేస్తున్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



కీసరలో చెక్కులు లబ్ధిదారులకు అందిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి



బోడుప్పల్‌లో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి, కార్పొరేటర్ చీరాల నర్సింహ

# ఉద్యమానికి ఊపిరి..బతుకమ్మ



జవహర్‌నగర్‌లో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పల్లపు రవి

**జవహర్‌నగర్, అక్టోబర్ 7:** తెలంగాణ ఉద్య మానికి బతుకమ్మ ఊపిరినిచ్చిందని, తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే బతుకమ్మ పండుగ ఎల్లాలు దాటిందని, చీరలు పంపిణీతో మహి ళలు ఆనందపడుతున్నారని కార్పొరేటర్ పల్లపు రవి అన్నారు. శనివారం కార్పొరేషన్‌లోని 6వ డివిజన్‌లో కార్పొరేటర్ పల్లపు రవి ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.

### ఘట్‌కేసర్‌లో..

**ఘట్‌కేసర్,అక్టోబర్7:** బతుకమ్మ పండుగ కానుకగా ప్రభుత్వం బతుకమ్మ చీరలను అంద జేయడం సంతోషంగా ఉందని చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ అన్నారు. బతుకమ్మ చీరలను కౌన్సిలర్లతో కలిసి ఆమె శనివారం మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాధవ రెడ్డి,కౌన్సిలర్లు శశికళ,రవీం దర్,జాంగీర్, బీఆర్ఎస్ నాయకులు ,మహిళలు పాల్గొన్నారు.అదేవిధంగా ఘట్‌కేసర్ వంతెన నిర్మాణ పనులను చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులతో పరి శీలించారు. స్లాబ్ పనుల గురించి నిర్వాహకు లను అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తిచేయాలని ఆమె సూచించారు.



ఘట్‌కేసర్‌లో చీరలను మహిళలకు అందజేస్తున్న చైరపర్సన్ పావనీ జంగయ్య యాదవ్.

# సిమెంట్ వినియోగంపై అవగాహన



సిమెంట్ నాణ్యతా ప్రమాణాలను సంచార ప్రయోగశాలలో వివరిస్తున్న చెట్టినాడ్ ప్రతినిధులు

**మేడ్చల్, అక్టోబర్ 7:** పారిశ్రామిక రంగ నిపుణుల అనుభవసారం నుంచి అందించే పరిజ్ఞానం ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎంతగానో ఉప యోగపడుతుందని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడ మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి అన్నారు. కళాశాలలో శనివారం సివిల్ ఇంజినీరింగ్ విభాగం విశ్వ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు సిమెంట్ సమర్థ విని యోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి చెట్టినాడ్ సిమెంట్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గడ్, ఒడిశా రాష్ట్రాల అధికారి మావుల్ రావు హాజరై, విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. చెట్టినాడ్ సంచార ప్రయోగశాల ద్వారా సంస్థకు చెందిన సాంకే తిక నిర్వహణను అధికారులు పృథ్వీ, శ్రావణ్ విద్యార్థులకు వివరిం చారు. కార్యక్రమంలో సివిల్ హెచ్‌వోడీ సుదర్శన్ రెడ్డి, సమన్వయకర్త శివరామప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మేడ్చల్ మున్సిపాలిటీ 18వ వార్డులో రూ.25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహ రెడ్డి శనివారం ప్రారంభించారు. కమిషనర్ త్రిల్లేశ్వర్‌రావు, రాజు, సాగర్, లక్ష్మణ్ గౌడ్, మణి తదితరులు పాల్గొన్నారు. -మేడ్చల్, అక్టోబర్ 7

# బీఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీల అభివృద్ధి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి

**మేడ్చల్, అక్టోబర్ 7:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలు ఎంతో అభివృద్ధి చెందాయని మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపి కానర్సింహారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులోని రాఘ వేంద్రనగర్ కాలనీలో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ జాకట దేవరాజ్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ త్రిల్లేశ్వర్‌రావు, మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, నాయకులు ప్రవీణ్‌కుమార్, వీరభద్రారెడ్డి, సత్యపాల్‌రెడ్డి, ప్రవీణ్, సచిన్, రాజిరెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యం

**శామీర్‌పేట, అక్టోబర్ 7:** గ్రామాభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నానని సర్పంచ్ జాము రవి అన్నారు. మూడుచింతలపల్లి గ్రామంలో శనివారం రూ.4 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగరాజు, మాజీ సర్పంచ్ బాలరాజ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నీరజ్‌గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మూడుచింతలపల్లి గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేస్తున్న సర్పంచ్ జాము రవి